## పగలు మామూలు మనిషిలాగే వుండి చీకటి పడగానే మనిషినే కొరుక్కుతినే అతన్ని గుర్తుపట్టడం ఎలా?




# రహ్యాబ్

గణపతిశాస్త్రికి నిద్రపట్టడంలేదు. ఎంత మరచిపోదామన్నా మధ్యాహ్నం సంగతులే గుర్తుకు వస్తున్నాయి. మధ్యాహ్నం బ్రేక్ అయిన తర్వాత, ఆయిదో పీరియడ్ జరుగుతోంది. ఆ నెల జీతాల బిల్లులపైద సంతకంచేసి, ప్రక్కనపెట్టి నాలుగయిదు 'ఎరండ్' లీవు చీటీలో చదివి రిమార్కులు రాసి ఫైలులో పెడుతుండగా, త్రీ టౌన్ పోలీసు స్టేషను సబ్ ఇనస్పెక్టరు స్వింగ్ డోర్సుమీద 'టకటక' కొట్టి లోపలికి వచ్చాడు.

పీక్ కేప్ తీసి టేబులుమీద పెట్టి, గణపతిశాస్త్రికి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు. కళ్ళద్దాలలోనుంచి గణపతిశాస్త్రి వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్ని చూశాడు. ముప్పై ఏళ్ళుంటాయి. సన్నగా పొడవుగా వుంటాడు. మీసాలు చాలా లావుగా పెంచాడు బుగ్గలు నిండుగా లేకపోడం మూలాన ఆ మీసం ఎబ్బెట్టుగా వుండి. లోతుకుపోయిన కళ్ళతో కనుగ్రుడ్లు, లోతు నూతిలో ఎండకు ప్రకాశించే నీళ్ళలా మెరుస్తున్నాయి

"మీరే హెడ్‌మాస్టరు గణపతిశాస్త్రి అనుకుంటాను" సబ్ ఇన్‌స్పెక్టర్ అడిగాడు

"నేను త్రీ టౌను పోలీసు స్టేషను సబ్ ఇన్‌స్పెక్టర్ని. వీరాచారిగారి పిల్లవాడు కనపించడంలేదు! ఆ అబ్బాయి మీ స్కూలులోనే 8వ తరగతి చదువుతున్నాట్ట అతడి గురించి మీరేమైనా చెప్పగలరా?"

"తొమ్మిదివందల మంది చదువుతున్నారీ స్కూల్లో. ఎనిమిదవ తరగతిలో



నాలుగు సెకన్లాగి అతను ఏ సైగనో

సబ్ ఇన్‌స్పెక్టరు ఫ్యాంటు పాకెట్టులో నుంచి ఒక ఫొటో తీశాడు గణపతిశాస్త్రి ఫొటో పరిశీలనగా చూశాడు ఎప్పుడూ చూసిన గుర్తులేదు ఆ ఫొటోలో కుర్రవాడు అందరిలాగానే వున్నాడు ప్రత్యేకత ఏమీ లేదు

"ఇప్పుడు క్లాసులు నడుస్తున్నాయి. అయిపోగానే 8వ తరగతి క్లాసు టీచర్లను అడుగుతాను కొంచెంసేపు వెయిట్ చేయండి"

"ఎక్కువసేపు కూర్చోడం కుదరదు ఇలాటి కేసులు ఇంకా రెండున్నాయి. రెవరెండు జాన్ మిషనరీ స్కూలుకెళ్లాలి తర్వాత మున్సిపల్ హైస్కూలుకెళ్ళి దర్యాప్తు చేయాలి... వెంటనే ఆ టీచర్లను పిలిపించగలరా ?"

"ఏమిటీ, ముగ్గురు తప్పిపోయారా ? ఇప్పుడే పిలిపిస్తాను. ఈ ముగ్గురూ కలిసి ఏ వూరన్నా వెళ్ళారేమో! టీనేజ్ కుర్రాళ్ళు కదా! ఎడ్వెంచర్ చెయ్యాలని అనిపించే వయసు...

సబ్ ఇన్‌స్పెక్టరు మాట్లాడలేదు రెండు రోజులనాటి పేపరు కట్టింగులో ఇలా వుంది అది తీసి గణపతిశాస్త్రికిచ్చాడు.

ఈ దరిద్రుల ఆవేదన

ఎవరైనా వింటారా?

కడుపులో ఆకలిమంటలు. నిద్రలోనైనా చల్లార్చుకుందామంటే వీలులేని పరిస్థితి. పగలంతా ఎక్కడో రెక్కలు ముక్కలు చేసుకుని పావలా డబ్బుల్తో గంజి కాచుకుని నిండీనిండని కడుపుతో నిద్రలోకి జారుకున్న తల్లి...తెల్లవారిన తర్వాత తన ప్రక్కలో పిల్లవాడు కనపడకపోతే, ఆమె హృదయం ఎలా వుంటుంది ? నోరులేని పసికందుల్ని ఎవరు ఎత్తుకుపోతున్నారు? నాలుగైదు రోజులుగా జరుగుతున్న ఈ ఘోరం గురించి అధికారులకు విన్నవిస్తే, వాళ్ళు నిమ్మకు నీరెత్తినట్టుగా మౌనంగా వున్నారు. ఇదే ఏడు అంతస్థుల మేడలో తమ చంటిపిల్లల్ని ఎత్తుకుపోతే, ఈ అధికారులు ఇలాగే నిర్లక్ష్యం చేస్తారా ?...

ఇంకా ఈ వార్త కొనసాగుతోంది అలా...

గణపతిశాస్త్రి అది చదవడం పూర్తి చేశాడు. నలుగురు క్లాసు టీచర్లు లోపలకు వచ్చారు. లోపల వున్న పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను చూసి ఒకక్షణం ఆశ్చర్యంతోను, భయంతోను బిగుసుకుపోయి మళ్ళీ సర్దుకున్నారు

గణపతిశాస్త్రి తన సబార్డినేటు ఉపాధ్యాయులకు విషయం వివరించి, సబ్ ఇన్‌స్పెక్టరు ఇచ్చిన ఫొటో చూపించాడు.

"వీడు నా క్లాసులో చదువుతున్నాడు. విశ్వాచారి. మూడు నాలుగురోజుల నుంచి ఆబ్సెంటే!"

ఆ నలుగురు క్లాసు టీచర్లలో ఒకరన్నారు

ఆ టీచర్ని కొన్ని ప్రశ్నలడిగిన తర్వాత, వెళ్ళడానికి ఉద్యుక్తుడవుతూ సబ్ ఇన్‌స్పెక్టర్ లేచాడు

"విశ్వాచారి ఏమయినాడండీ ?" సబ్ ఇన్‌స్పెక్టరును ఆ టీచరు అడిగాడు.

"అదేకదా ఇన్వెస్టిగేట్ చేస్తూంట!

వీపొక్కడే కాదు ఇంకా ఇద్దరు కనబడడం లేదు"

"పేపరులో వేసిన పసిపిల్లల అపహరణ సంగతి..." గణపతిశాస్త్రి అడిగాడు

"అది ఇన్వెస్టిగేషనులోనే వుంది వాటితో పాటు ఇంకా మళ్ళీ కొత్త కేసులేమి లేవు పిల్లల్ని ఎత్తుకుపోయి ముఠా ఏదో ఈ పనలు చేస్తుందని మా అనుమానం"

"పిల్లలను ఎత్తుకుపోయే ఏం చేస్తారు?" విశ్వాచారి క్లాసు టీచరు అడిగాడు

"కాళ్ళ చేతులు విరిచేసి, ముష్టివాళ్ళుగా మార్చి, పట్టణాలలో అడుక్కోడానికి వాడుకుంటారు"

"పెద్దవాళ్ళయితే ఫర్వాలేదు. మరీ చిన్నపిల్లల్ని ఎందుకు ఎత్తుకుపోతున్నట్టు?"

"అదే మాకు అంతుపట్టడం లేదు ఏద్దిరా కల్ (మతసంబంధమైన ఒక తెగ) ఈ పిల్లల్ని బలికి వాడుతున్నారా? అనేది కూడా మా అనుమానం"

గణపతిశాస్త్రి, మిగిలిన నలుగురు టీచర్లు, కొంచెం దూరంలో శ్రద్ధగా వింటున్న పూర్ణ్ణ, ఇబ్రహీం, జగన్నాథ భయంతో కొయ్యబారిపోయారు గణపతి శాస్త్రి ఒక్కగానొక్క కొడుకు స్వయం ప్రకాష్ నలుగురు టీచర్లకు పిల్లలున్నారు పదిహేను ఏళ్ళలోపు పిల్లలే! ఇబ్రహీంకి ఎనిమిది మంది జగన్నాథకు ఆరుగురు పిల్లలు వాళ్ళ మనసులు ఎక్కడో వున్నాయి తమ పిల్లలతో ఒకొక్కళ్ళు గురుకు వస్తున్నారు వీళ్ళంతా క్షేమంగా వున్నారా? జాగ్రత్తగా ఉండమని చెప్పాలి! అనుకున్నారు అంతా

సబ్ ఇన్స్పెక్టరు వెళ్ళిపోవడం ఎవరూ గమనించలేదు

*  *  *

సన్నటి బెడ్‌లైటు వెలుగులో గణపతి శాస్త్రి గది అంతా చూశాడు నాలుగు అడుగుల దూరంలో వెంకటలక్ష్మి నిద్రపోతూ వుంది భర్తకు మనసంతా గందరగోళంగా వున్నట్టు ఆమెకు తెలీదు కొంచెం ఎడంగా స్వయంప్రకాష్ నిద్రపోతున్నాడు అమాయకంగా నిద్రపోతున్న స్వయం ప్రకాష్‌ను చూశాడు గణపతిశాస్త్రి పందొమ్మిదేళ్ళ నూనూగు యవ్వనంలో వున్నాడు ఇంటర్ పూర్తిచేసి బి.ఎస్‌సి



అప్పారావు లేడు

## బదులు

"నీ కళ్ళు చేపకళ్ళు, స్వరం కోయిలస్వరం, నడక రాజహంస నడక" కామాక్షిని వెంబడిస్తూ అంటున్నాడు అప్పారావు

"నా అన్న పోలీసాఫీసరు నా చెప్పులు బాటా చెప్పులు" అని బదులిచ్చి కామాక్షి వెనక్కి చూసింది.

—సత్య ప్రశాంత్ (హైదరాబాద్)

మొదటి సంవత్సరంలో చేరాడు. అందువ
ల్లన ఒడుదుడుకుల పొంతు లేన్నంగా వున్నా,
ఆరోగ్యంగా వున్న కొడుకుని చూసి
గణపతిశాస్త్రి గుండె కుదుటపడింది.
స్వయం ప్రకాష్ ఇంకా చిన్నపిల్లవాడు
కాదు. తను అనవసరంగా భయపడు
తున్నాడా?

కుదుటపడ్డ మనసుతో గణపతిశాస్త్రికి మాగన్నుగా నిద్రపట్టింది. ఏదో చప్పుడు అయింది. ఉలిక్కిపడి లేచాడు. వీధి తలుపు తెరచి వుంది. స్వయంప్రకాష్ అప్పుడే వీధిలోకి అడుగుపెట్టాడు. స్వయం ప్రకాష్ బయటకు వెళ్ళవలసిన అవసరం లేదు. టాయిలెట్స్ లోపలే వున్నాయి.

గణపతిశాస్త్రికూడా లేచాడు. టేబుల్ పైన కళ్ళజోడు తగిలించుకుని బయటకు వచ్చాడు.

బయట చల్లగా వుంది. పిండిపోసినట్లా వెన్నెల. చెట్ల ఆకులనంటి నీడలా. చెట్ల క్రింద పాములు కదులుతున్నట్లు సన్నటి పొగమంచు తెర.

స్వయం ప్రకాష్ ఇంటి గేటు తలుపు తీసుకుని బయటకు వెళ్ళాడు. వెంకటేష్ రెడ్డిగారిల్లు, తన ఇంటి ఎదురుగా. ఆయన పట్నంలో వున్నా, పాడిచేస్తూ వుంటారు. పెద్ద ఇంటి కాంపౌండులో వేపచెట్టు క్రింద గడ్డిమేటు ప్రక్కన రేకుల షెడ్డులో కొన్ని గేదెలు. ఆవులు. ఇంకా కొంత దూరంలో కోళ్ళఫారం.

అంతా నిశ్శబ్దంగా వుంది.

నీడలో నిలబడ్డాడు గణపతిశాస్త్రి. స్వయంప్రకాష్ రెడ్డిగారి ఇంటి ఆవరణలో ప్రవేశించాడు.

చప్పుడు కాకుండా వెంబడించాడు గణపతిశాస్త్రి. బయట చలికి కాళ్ళ వేళ్ళు కొంకర్లుపోతున్నాయి.

స్వయం ప్రకాష్ కోళ్ళఫారంలోకి వెళ్ళాడు. చిన్న కోడిపిల్లను ఒకదాన్ని పట్టుకువచ్చాడు. వేపచెట్టు క్రింద గడ్డి మేటుపైన కూర్చుని స్వయంప్రకాష్ దాన్ని పైకెత్తాడు.

గుండె ఆగిపోతుండగా, గుడ్లు పెద్దవి చేసుకుని చూస్తూ వుండిపోయాడు గణపతిశాస్త్రి. జీవితంలో వూహించని షాక్ అది. కనురెప్ప వేయకుండా చూస్తున్నాడు.

గణపతిశాస్త్రి ఉలిక్కిపడ్డాడు. సన్నటి పైపులోనుంచి వచ్చినట్లుగా శబ్దం. త... త... థ... ఆ శబ్దం పెద్దదయింది.

చీకటిలో వున్న గణపతిశాస్త్రికి ఆ శబ్దానికి కారణం తెలిసింది.

నల్లటి మోటరుసైకిలొకటి రోడ్డు పైనుంచి దూసుకుపోయింది.

* * *

"మీరు సరిగ్గా చూశారా? చల్లటిగాలి కోసం బయటికి వెళ్ళి వుండొచ్చుగా" గణపతిశాస్త్రి చెప్పినది విని డాక్టర్ పాటిల్ అన్నాడు.

"ఒడుదుడుకులు లేకుండా రొటీన్‌గా సాగిపోతుంది నా జీవితం. ఒక చిన్న రాయి విసిరినా, ఆ అలలు ఎక్కువగా అనిపిస్తాయి నాకు... చిన్న పోలీస్ అధికారి ఒకరు మా స్కూలుకి వచ్చి తప్పిపోయిన వాళ్ళను గురించి వాకబు చేస్తూ చెప్పిన విషయాలు నెమరువేసుకుంటున్న నాకు నిద్రపట్టలేదు. నేను పూర్తిగా మెల

ఉపహారి ఉన్నాను" గణపతి శాస్త్రి అన్నాడు.

"మిస్టర్ శాస్త్రి... మీరు శుద్ధ శాకాహారులా? అడిగానని ఏమీ అనుకోవద్దు... అహారంపు అలవాట్లకు, కులానికి లంకె ఎప్పుడో పోయింది"

"నేను ఇంకా సనాతన సాంప్రదాయాలు పాటిస్తూనే వున్నాను. శాకాహార లోను. మా సహోదరులోను. మంచి చెడులు నాకంతగా తెలియవుగాని. నేను గుడ్డుకూడా ముట్టను. నా భార్య పరమ భాగవతురాలు. నిప్పు కూడ కడిగి దానికి మడి కడుతుంది. అటువంటి మా ఇంట్లో, ఒక్కగా నొక్క కొడుకు... ఇలా చేశాడంటే.."

"ఇప్పుడు కాలేజీలో చదివే కుర్రాళ్ళతో సరదాగా అలవాటు చేసుకుంటాడు..." తేలిగ్గా అన్నాడు డాక్టరు పాటిల్.

"వండినది తింటే అదో వింత కాదు బతికున్నదాని మెడవిరిచి. పచ్చిగా..."

అదిరిపడ్డాడు డాక్టర్ పాటిల్.

"పచ్చిమాంసం తిన్నాడా?... యూ మీన్ రా మీట్..."

"అవును..."

ఆలోచనలో పడ్డాడు డాక్టరు

"మిస్టర్ శాస్త్రి! అడిగానని ఏమను కోకండేం? మీ అబ్బాయి మీరు కన్న వాడేనా? లేక దత్తతలాంటి దేమైనా..."

"నా భార్య నవమాసాలు మోసి కన్న దండీ..." చెబుతున్న గణపతి శాస్త్రికి హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చింది.

పంతొమ్మిది ఏళ్ళక్రితం జరిగింది చెప్పాడు

"ట్రాన్స్‌ప్లాంట్ ఎవరు చేశారు?"

"ప్రొఫెసర్ జోల్ జాన్సన్... పెద్ద హాస్పిటల్లో..."

"ఏదీ... ఆ అమెరికన్"

"అవును..." చెప్పాడు గణపతి శాస్త్రి.

"మా పెళ్ళయి పన్నెండేళ్ళయింది. ఇంతవరకు పిల్లల్లేరు. నాకు ముప్ఫయి మూడు. నా భార్యకు ఇరవయి తొమ్మిది వస్తున్నాయి. ఎన్నో మందులు హార్మోను

## ఎలుకల ప్రతాపం



అరుణాచల్ ప్రదేశ్‌లో ఎలుకల జోరు పెరిగిపోయిందట! పొలాల్లో స్వైర విహారం చేస్తున్న ఎలుకలకు భయపడి...పంటల సంగతి మర్చిపోయి రైతులంతా ఇళ్ళల్లో కూర్చుంటున్నారంటే...నిజంగా మనం నమ్మలేం! మీరు నమ్మినా...నమ్మకపోయినా అది నిజమే! ఆ మధ్య అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగారు, యుద్ధ ప్రాతిపదిక మీద ఏర్పాట్లుచేసి. ఎలుకల్ని చంపేస్తామని అందరికీ హామీ ఇచ్చారట! చూద్దాం...! మనుషులకూ...ఎలుకలకూ, ఎటువంటి కురుక్షేత్రం జరుగనున్నదో!

—గురు

ధీరపీ కూడా పొందాం. మాకు పాడీపంటా లేకపోయినా ఇల్లు, వాకిలీ వున్నాయి. నెలకు ఐదువందల జీతం ఇచ్చే ఉద్యోగం. మాకిద్దరికీ ఎటువంటి అనారోగ్యమూ లేదు గ్రుడ్డు తింటే మంచిదంటే ఏం మంచో చెప్పమన్నాను. ఎంతయినా శ్రోత్రియ బ్రాహ్మణ్ణి మా నాన్నగారి హయాం వరకు వైదిక వృత్తే ఇలా గవర్నమెంటు వుద్యోగాల్లో ఎవరూ లేరు"

అమెరికన్ డాక్టర్ జకీల్ జాన్సన్ దగ్గరికి పంపించాడు గణపతిశాస్త్రి డాక్టరు ఎంతో అనుభవమూ పేరుగల జాన్సన్ నిరంతరం ఏదో ప్రయోగాలు చేస్తూ వుంటాడు

నవ్వుతూ చూశాడు డాక్టర్ జాన్సన్

"ఆ రిపోర్టులన్నీ చదివాను. స్పెర్మ్ కౌంట్, మొటిలిటీ చాలా హెల్తీగా ఉన్నాయి. అయితే మీ భార్యాగారిలో లోప వుంది ఓవరీస్ నుండి యుటేరస్‌కి వెళ్ళే ట్యూబ్స్ డిఫెక్టివ్... అయినా భయం లేదు"

జాన్సన్‌తో ఆ తర్వాత నాలుగు రోజులు గణపతిశాస్త్రి వెంకటలక్ష్మి హాస్పిటల్‌లోనే వున్నారు. బి ఎ చదువుకున్న గణపతిశాస్త్రి జాన్సన్ చెబుతున్న మెడికల్ టెర్మ్స్ అర్థమయినట్టు లేదు. గణపతిశాస్త్రి రేతఃకణాల్ని, డిఫెక్టివ్ ట్యూబ్స్‌ను బైపాస్ చేసితీసిన ఓవరీస్‌తో జత చేసి, ఇన్‌క్యుబేటర్లో పెట్టాడు జాన్సన్ ఫలదీకరణమైన తర్వాత. ఆ ఫలదీకరణ చెందిన అండాన్ని యుటేరస్‌లో ఇంప్లాంటు చేశాడు డాక్టర్ జాన్సన్ అలా ఫలదీకరణ చెందిన అండంలో వెంకటలక్ష్మి గర్భంలో మామూలుగా పెరిగి తొమ్మిది నెలల తర్వాత స్వయంప్రకాష్ పుట్టాడు.

"తల్లిదండ్రుల నుండి 'హెరిడిటరీ'గా కొన్ని లక్షణాలు పుణికి పుచ్చుకుంటాం మనం అందరం. మీ తరఫునగాని, మీ ఆవిడ తరఫునగాని, ఎవరో పచ్చిమాంసం తినే గుణం కలిగిన వారుంటారు అందుకే ఇలా అయివుంటుందని నా అనుమానం. నాకు జెనిటిక్ ఇంజినీరింగ్ అంత ప్రవేశం లేదు ఈ పదేళ్ళలో ఎన్నో మార్పులు వచ్చాయి ఆ శాస్త్రంలో. మీరు అంత పట్టుదలగా వుంటే ఆ ప్రొఫెసర్నే అడగాలి" డాక్టరు పటేల్ సలహా ఇచ్చాడు

గణపతి శాస్త్రికి చాలా పట్టుదలగా వుంది

ఆ ప్రొఫెసర్ని చూడాలి అనుకున్నాడు గణపతిశాస్త్రి స్వయంప్రకాష్‌ని ఆ రోజు నుంచి పరిశీలనగా చూస్తున్నాడు స్వయంప్రకాష్ ఏమీ జరగనట్టే వుంటున్నాడు.

* * *

స్వయంప్రకాష్ మరీ చిన్నవాడు కాదు కాబట్టి ఎవరూ ఏమీ చేయలేరు అనుకున్న గణపతి శాస్త్రి వూహలు తల్లక్రిందులు చేస్తూ వార్తాపత్రికలో ఒక వార్త పడింది.

"ఇప్పుడు యువకుల వంతు"

రెండు నెలలుగా జరుగుతున్న మనుషుల దొంగతనాలు. పసిపిల్లల వంతు అయి చిన్నపిల్లల వంతు అయి ఇప్పుడు యువకుల వరకూ వచ్చింది ఎస్.కె.సి. కళాశాలలో బి ఎ బి కామ్ చదువుతున్న ఇద్దరు యువకులు రెండు రోజులనుండీ కనపడడం లేదు అంతుపట్టని ఈ అపహ

రింపులకు అంతులేదా? ప్రజలు గగ్గోలు యింకా అధికార్ల చెవిన పడలేదా?

ఈ వార్త చదివిన గణపతిశాస్త్రి వులిక్కిపడ్డాడు. ఎస్ కె సి కాలేజీకి ఫోను చేసి తనెవరో చెప్పాడు.

"మా అబ్బాయి స్వయంప్రకాష్... బి.ఎస్‌సి ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడండీ..."

"స్వయంప్రకాష్ ...ఇప్పుడే రిపోర్టు వచ్చింది. అతను నాలుగువారాల నుంచి కాలేజీకి రావడంలేదండీ" అవతల కాలేజీ ప్రిన్సిపాల్ చెప్పాడు.

చెప్పులు తొడుక్కుని గొడుగు వేసుకుని ఇంటికి బయలుదేరాడు గణపతిశాస్త్రి. వెంకటలక్ష్మి బయట బియ్యం ఏరుకుంటూ వుంది.

"స్వయంప్రకాష్ ఇంట్లో వున్నాడా" భార్యను అడిగాడు.

"ఇప్పుడే ఎడ్వకేటు రెడ్డిగారు పిలుచుకు వెళ్ళారు ఇద్దరూ కలిసి బయటికి వెళ్ళారు" సమాధానం ఇచ్చింది వెంకటలక్ష్మి.


"రెడ్డిగారా? ఆయనకి పిల్లకి స్నేహం ఏమిటి?"

అప్పుడు గుర్తొచ్చింది గణపతిశాస్త్రికి. తన పౌల్ట్రీ ఫారంలో కోళ్ళు పోయిన సంగతి, దానికి స్వయంప్రకాష్ కారణం అన్న సంగతి కనిపెట్టి వుంటాడు. అందుకే పిలిచారా?

రెండుగంటల తర్వాత స్వయంప్రకాష్ వచ్చాడు.

రెడ్డిగారు రాలేదు.

డాక్టర్ జకీల్ జాన్సన్‌కి అరవై ఏళ్ళుంటాయి. అమెరికన్ హాస్పిటలుకి రెండు ఫర్లాంగుల దూరంలో అతని లేబరేటరీ వుంది. డాక్టర్ ఎడ్వర్డుతోను,



స్టెపిటోతోను "హ్యూమన్ ఇన్‌ఫెర్టిలిటీ" గురించి పరిశోధనలు చేసి. తర్వాత ఇండియా వచ్చాడు.

గణపతిశాస్త్రి డాక్టరు పటేలు రాసిచ్చిన ఉత్తరం ఆయనకిచ్చాడు. తనకు ఆయనతో అయిన మొదటి పరిచయం గురించి చెప్పాడు.

"మేం శాకాహారులం. పట్టింపులు చాలా ఎక్కువ. క్రమశిక్షణలో పెరిగాం మా వంశం అందరూ. అటువంటిది ఇప్పుడు నా కొడుకు సత్యప్రకాష్ ఇలా..." అని వివరించాడు గణపతిశాస్త్రి.

లేబరేటరీ ఫార్మాల్డిహైడ్ వాసన నా క్కౌ రిపోతోంది. పెద్దగాజు సీసాలలో ఫార్మాల్డిహైడ్ ద్రావకంలో అనేక అవయవాలు వున్నాయి.

"మిస్టర్ శాస్త్రి! చెస్ట్ వర్రీ. మన ఈ బ్రెయిన్ వుందీ చూశారా! చాలా చాలా కాంప్లెక్స్ అందుకే దానిమీద పరిశోధనలు చేస్తున్నాను చూడండి మనిషి వయసుతో పాటు ఎలా పెరుగుతుందో, ఎంత కాంప్లెక్స్ తయారవుతుందో మెదడు చిన్న గాజు సీసాల్లో వున్నది పసిపిల్లల మెదడు ఇంకా ఎదగలేదు అందుకే ఏది మంచో ఏది చెడో తెలుసుకోలేరు. అందుకే అన్నీ తింటారు మట్టి వగైరా...తర్వాత [illegible] ఏళ్ళనుండి పదమూడేళ్ళ వరకు నేలకడ పుండము ఆకలి ఎక్కువ పదమూడేళ్ళ నుండి ముప్పయిఏళ్ళ వరకు పసిఛాయలు పోయి. ఆలోచనాశక్తి పెరుగుతుంది కొందరిలో ఇది అస్తవ్యస్తంగా వుంటుంది ముప్పయి దాటిన తర్వాత మెదడు పరిపూర్ణంగా తయారవుతుంది చాలా ప్రాక్టికల్‌గా ఆలోచిస్తుంది ఎందుకీ మార్పులు? ముప్పయి దాటిన తర్వాత బ్రెయిన్ ఇదుగో..."

గణపతిశాస్త్రి కాలీఫ్లవర్ ఆకారంలో వున్న ఆ మెదడు నమూనాల్ని చూశాడు.

గ్లోవ్స్ తొడుక్కున్న చేతిలో మెదడు పట్టుకుని, చిన్న సూదితో గుచ్చుతూ చెబుతున్నాడు జాన్సన్

"ఈ మెదడు ముఖ్యమైన నెర్వస్ సెంటరు. ఈ భాగం థాట్...ఆలోచనకు సంబంధించింది దానిపైన కాన్షస్‌నెస్, మెలకువ ఆపైన ఎలాబొరేషను, మెదుల్లా అబ్లాంగేటా పైన కాంట్రాలేటరల్ విజన్ చూపు. ఆపైన దృష్టి. ఈ కుడివేపు వైపు ఇక్కడ జ్ఞాపకశక్తి ఆపైన వింటిది కలిగించే స్థలం ఇది టాపున కాళ్ళు చేతులు కదిలించే నరాలు దీనినే సెన్సరీమోటార్స్ అంటారు దానిక్రింద నాలుక లాలాజలానికి సంబంధించింది. ఇంత జటిలమైన బ్రెయిన్‌లో ఎక్కడో ఒకచోట తప్పుంటే అది ఈ రకమైన విపరీతపు ప్రవర్తనకు దారితీసుంది

ఈ రోజు అబ్బాయిని ఇక్కడ బాగా అబ్జర్వ్ చేయండి...మళ్ళీ వెళ్ళండిరండి. రేపు నేను కొంచెం బిజీ..." డాక్టర్ జాన్సన్ మాటలు సరిగా వినపడలేదు గణపతిశాస్త్రి. సూదితో గుచ్చి మెదడు భాగాలు చూపిస్తూన్నప్పుడు, క్షణంలో వెయ్యోవంతు జరిగిన విషయంచూసి అతని కళ్ళు గగుర్పొడిచింది. సూదితో పొడిచినప్పుడు ఆ మెదడు కదిలించుకుపోయింది.

దానిలో ఇంకా ప్రాణం వుందా? లేదా తన భ్రమా?...

* * *

వెంకటలక్ష్మి పుట్టింటికి ప్రయాణం పెట్టుకుంది. స్వయంప్రకాష్ ఆమెను తీసుకు వెళ్ళి వదిలి రావడంవల్ల, ఆ రోజు స్వయంప్రకాష్‌ను పరిశీలించే అవకాశం కలగలేదు గణపతి శాస్త్రికి.

"ఎన్నేళ్ళు వచ్చినా ఇంకా పుట్టింటి మీద ఆశ వదల్లేదు నీకు" నవ్వుతూ అన్నాడు గణపతి శాస్త్రి.

"ఏదో పోనేలేగా నే వెళ్ళేది. పది రోజుల క్రితం సంక్రాంతికి వెళ్ళలేదు. ధాన్యం నూర్పిళ్ళు అయ్యాయంట. నా పసుపు కుంకుమ కింద ఇచ్చిన రెండు ఎకరాలలో పండిన వడ్లు పట్టుకెళ్ళమని, అన్నయ్య ఉత్తరం రాశాడు... అవి తెచ్చి పెట్టుకుంటే మనకి ఈ ఏడాదంతా లోటుండదు..."

"సరే వెళ్ళేయ్..." స్వయం ప్రకాష్ కాలేజీకి వెళ్ళటం లేదన్న విషయం చెబుదామనుకుని, అది మానుకొని వూరుకున్నాడు గణపతిశాస్త్రి.

తల్లిని దిగబెట్టి మాటిరిగా వచ్చాడు స్వయం ప్రకాష్.

* * *

బెడ్‌లైటు వెలుగు సన్నగా పడుతోంది. ఒళ్ళంతా దుప్పటి కప్పుకుని దుప్పటి సందులోంచి చూస్తున్నాడు గణపతిశాస్త్రి. ముసుగు పెట్టి పడుకున్నాడు స్వయం ప్రకాష్.

సుదూరంలో వున్న గుహలోంచి వచ్చినట్టుగా సన్నటి శబ్దం. శబ్ద సిద్ధిలో స్పష్టంగా కాని, సన్నగా వినబడుతోంది.


"డు...డు...డు...

క్రమంగా ఎక్కువైన ఆ చప్పుడు బాగా దగ్గరయి, మళ్ళీ దూరమయి పోయింది. అది మోటారు సైకిలు శబ్దం. ఎవరో అర్ధరాత్రిపూట మోటారు సైకిలుమీద పోతున్నాడు?

గణపతి శాస్త్రి ఆలోచనలు ఒక్కసారి ఆగిపోయాయి.

స్థాణువులా పడుకున్న స్వయంప్రకాష్ లేచాడు. దుప్పటి ప్రక్కకు తొలగించి మంచం దిగాడు. తలుపు తీసుకుని ముందుకు

## లేటు



రోజూ ఆఫీసుకి ఆలస్యంగా వస్తుంటాడు వాసుదేవరావు ఆ రోజు ఆఫీసరు నిలదీసి అడిగాడు.

"రోజూ అందరూ ఎప్పుడు ఆఫీసుకి వస్తున్నారో తెలుసా?" కోపంగా అడిగాడు ఆఫీసర్.

"అది నాకెలా తెలుస్తుందండీ! నేను వచ్చేసరికే వాళ్ళంతా వచ్చేస్తున్నారు" తాపీగా చెప్పాడు వాసుదేవరావు

—ఆర్. ఎస్. రాణి (హైదరాబాద్)

నడిచాడు. చల్లటిగాలి రివ్వున వచ్చింది గదిలోకి

వెన్నెల లేదు. మసక చీకటి వెనుకే గణపతి శాస్త్రి

స్వయంప్రకాష్ ఎడ్వొకేటు రెడ్డిగారి ఇంటికి వెళ్ళాడు చీకటిలో గోశాలలో దూరాడు గోశాలలో స్వయంప్రకాష్‌కి ఏం పని? పౌల్ట్రీ ఫారంలోకి పోతాడనుకున్న గణపతి శాస్త్రి అంచనా తారుమారయింది.

భయంకరంగా అరించింది ఆవు ఆ నిశ్శబ్దంలో. హృదయ విదారకంగా వినిపించిన ఆ కేకకు అక్కడంతా మారుమోదింది ఎక్కడో మోటారు సైకిలు స్టార్టు అయిన శబ్దం భయంతో శరీరం మీద వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి గణపతి శాస్త్రికి ఆయాసపడుతూ ఇంట్లోకి వచ్చాడు మంచం మీద వాలిపోయాడు

ఉదయం తెలిసింది రెడ్డిగారి ఆవులలో ఒకదాన్ని ఎవరో మెడ విరిచేసారని.

ఆవును పూజిస్తారు హిందువులు అటువంటి ఆవును హింసించే స్వయంప్రకాష్ ఎటువంటి వాడు?

ఆలస్యం చేయకుండా అమెరికన్ హాస్పిటల్ వైపు వేగంగా అడుగులువేస్తూ వెళ్ళాడు గణపతి శాస్త్రి

* * *

"మాకు అతి పవిత్రమైనది గోవు గోవు కారణంగా ఎన్నో కలహాలు జరుగుతుంటాయి మా దేశంలో [illegible] అయినా, శాకాహారులం గోవును తల్లిలా పూజిస్తాం మా దేశంలో [illegible] కూడా గోవు మాంసం తినరు అక్కడ అటువంటిది నా కొడుకు స్వయంప్రకాష్ ఆవు మెడ విరిచేశాడు. నిన్న రాత్రి" ఆవేదనగా చెబుతున్న గణపతి శాస్త్రి మాటలు వింటున్నాడు ప్రొఫెసర్ జాన్సన్.

ఒక పెద్ద గాజు సీసాలో ద్రావకం పోస్తున్నాడు జాన్సన్ ప్రక్కనే గాజు డిష్. ఎర్రగా రక్తం ఓడుతూ ఓ మెదడు వుంది

నిన్న మెదడు మీరు పూర్తిగా చూడలేదు ఈ బేస్ చూడండి. ఇది మెడుల్లా అబ్లాంగేటా... ఈ ప్రక్కన సెరిబ్రమ్. ఇది పాన్స్ తర్వాత సెరిబెల్లమ్ ఆ పైన లేటరల్ సెరిబ్రైవ్ ఫిషర్...

రక్తం కొంచెంగా కారుతున్న ఆ మెదడు చూడగానే వాంతి అయినట్టయింది. చూస్తున్న మెదడు భాగాలను ఒక క్షణం చూడటం మానేసి డాక్టరు జాన్సన్ చేతికేసి చూడ్డం మొదలుపెట్టాడు, శాస్త్రి మెదడు భాగాలతోపాటు కదులుతున్నది, ప్రొఫెసర్ చేతిలోని బాల్ పాయింట్ పెన్ను... అది తనకు పరిచయమైనది... ఎవరిదీ? దాని పైన తెల్లటి అక్షరాలు పెయింటు చేసి వున్నాయి ఎస్ పి

ఆ పెన్ను తాను స్వయంప్రకాష్‌కు కొనిచ్చాడు... ఎస్ పి. అని తనే తెల్ల పెయింటుతో రాశాడు ఎస్. పి స్వయంప్రకాష్ ఆ పెన్ను ఈ ప్రొఫెసరు చేతిలోకి ఎలా వచ్చింది?

ప్రొఫెసరు చేతిలో మెదడు కొంచెం కదిలింది. దాన్ని గ్లాసు జార్‌లోకి వదిలేశాడు ప్రొఫెసర్.

* * *

"మనిషి ప్రవర్తనకూ, ఇతర గుణగణాలకు మూలం మెదడు కాదని ఇంకేదో

వుందని ఇరవై ఏళ్ళ క్రితమే మేం అనుమానించాం. మనిషి శరీరంలో ముఖ్యాంశం ప్రోటీన్సు. మన శరీరంలో కండరాలు అవయవాలు, హెమో గ్లోబిన్ వీటన్నిటికీ ప్రోటీన్సు మూలం. సెల్ లో, ప్రోటీన్సుతో బాటే ఎంజైమ్సు కూడా వుంటాయి. పోలీ పెప్టైడ్స్ అని ప్రోటీన్సు సబ్-యూనిట్స్ ఈ యొక్క స్ట్రక్చరు అంతా వంశానుగతంగా వచ్చే "జీన్" అనేది నిర్ణయిస్తుంది. ఏది ఎంతవరకు వుండాలో ఈ "జీన్" అనేది నిర్ణయిస్తుంది. ఈ "జీన్స్" మళ్ళీ డియాక్సీ రిబో న్యూక్లియిన్ ఎసిడ్స్ రిబో న్యూక్లియన్ ఎసిడ్స్ అని కలిగి వుంటాయి. మనిషికి వంశానుగతంగా సంక్రమించే రోగాలు రాకుండా చేయాలంటే ఈ "జీన్స్" సరియైనస్థాయిలో వుండాలి..!సారీ...ఇదో పెద్ద సైన్సు... విషయమేమిటంటే. మనిషి జీన్సుతో, ఒక జంతువు జీన్సు కలిపితే ఏమవుతుంది? ఏ జీన్ దానికనెటుగా వుంటుందో ఆ లక్షణాలు వచ్చినా ఆశ్చర్యంగా ఆ రెండో "జీన్" లక్షణాలు కూడా వుంటాయి. ఏకకణ జీవి అయిన "ఇకోలి"తో "క్లోనింగ్" జరిపారు. అవి మంచి ఫలితాలనిచ్చాయి.

ప్రొఫసరు జాన్సన్ తను చెప్పినది వినడం లేదని గణపతిశాస్త్రి ఎటో చూస్తున్నాడని గ్రహించాడు. అతడు చూపును అనుసరించి వెళ్ళాడు ప్రొఫసరు లేబరేటరీ దూరంగా, మసక వెలుతురుగా వున్న గది ఒకటి తెరచి వుంది. అందులో కొన్ని బట్టలు...పిల్లలవి.. యువకులవి... పెద్దవాళ్ళవి...ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి గణపతిశాస్త్రి ముఖం చూచిన జాన్సన్ ముఖం బిగుసుకుంది.


ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి

అది ఒక స్త్రీ బట్టలు!...చీర!... రవిక!...ఆకుపచ్చ రంగువి! క్రొత్తవి! వూరు కెడుతూ పెంకి లక్ష్మి కట్టుకున్నవి!

తలలో అగ్ని పర్వతం బద్దలయింది గణపతి శాస్త్రికి లేబరేటరీ తలుపు లాక్ చేసి వస్తున్న జాన్సన్ మృత్యువులా కన

---

## శని గ్రహ మహిమ



పౌరాణికంగా శని గ్రహానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఒక్కడితో ఆగక శాస్త్రవేత్తల దృష్టిలో కూడా ఓ గుర్తింపు పొందాడీ మధ్య శని! మొన్నీ మధ్యన అమెరికావారు అంతరిక్షంలోకి పంపిన వాయేజర్-2 అనే అంతరిక్ష నౌక భూమి మీదకు పంపిన ఫోటోలనుబట్టి శని గ్రహానికి ఇరవై మూడు ఉపగ్రహాలు ఉన్నట్లు వెల్లడయింది. అంటే-మన భూమికి ఉన్న చంద్రుడు ఒకడే-శనికి మాత్రం ఇరవై మూడు మంది చంద్రులు ఉన్నారన్నమాట! కంగ్రాట్స్ శని గ్రహ గారూ!

-గురు

వుందని ఇరవై ఏళ్ళ క్రితమే మేం అనుమానించాం. మనిషి శరీరంలో ముఖ్యాంశం ప్రోటీన్సు. మన శరీరంలో కండరాలు అవయవాలు, హెమోగ్లోబిన్ వీటన్నిటికి ప్రోటీన్సు మూలం సెల్ లో, ప్రోటీన్సుతో బాటే ఎంజైమ్సు కూడా వుంటాయి పోలీ పెప్టైడ్స్ అని ప్రోటీన్సు సబ్-యూనిట్స్ ఈ యొక్క స్ట్రక్చరు అంతా వంశానుగతంగా వచ్చే "జీన్" అనేది నిర్ణయిస్తుంది ఏది ఎంతవరకు వుండాలో ఈ "జీన్" అనేది నిర్ణయిస్తుంది. ఈ "జీన్స్" మళ్ళీ డియాక్సీ రిబో న్యూక్లియన్ ఎసిడ్స్ రిబో న్యూక్లియన్ ఎసిడ్స్ అని కలిగి వుంటాయి మనిషి వంశానుగతంగా సంక్రమించే రోగాలు రాకుండా చేయాలంటే ఈ "జీన్స్" సరియైనస్థాయిలో వుండాలి...! సారీ...ఇదో పెద్ద సైన్సు... విషయమేమిటంటే. మనిషి జీన్సుతో, ఒక జంతువు జీన్సు కలిపితే ఏమవుతుంది? ఏ జీన్ డామినెంటుగా వుంటుందో ఆ లక్షణాలు వచ్చినా [illegible]గా ఆ రెండో "జీన్" లక్షణాలు కూడా వుంటాయి ఏకకణ జీవి అయిన "ఇకోలి"తో "క్లోనింగ్" జరిపారు. అవి మంచి ఫలితాలిచ్చాయి


ప్రొఫెసరు జాన్సన్. తను చెప్పినది వినటం లేదని గణపతిశాస్త్రి ఎటో చూస్తున్నాడని గ్రహించాడు అతడు చూపును అనుసరించి వెళ్ళాడు ప్రొఫెసరు లేబరేటరీ దూరంగా, మసక వెలుతురుగా వున్న గది ఒకటి తెరచి వుంది అందులో కొన్ని బట్టలు...పిల్లలవి.. యువకులవి... పెద్దవాళ్ళవి...ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి గణపతిశాస్త్రి ముఖం చూచిన జాన్సన్ ముఖం బిగుసుకుంది

ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి

అది ఒక స్త్రీ బట్టలు!...చీర!... రవిక!...ఆకుపచ్చ రంగువి! క్రొత్తవి! వూరు కెడుతూ [illegible]ట్టుకున్నవి!

తలలో అగ్ని పర్వతం బద్దలయింది గణపతి శాస్త్రికి లేబరేటరీ తలుపు లాక్ చేసి వస్తున్న జాన్సన్ మృత్యువులా [illegible]న

## శనిగ్రహ మహిమ



పౌరాణికంగా శని గ్రహానికి ఎంతో ప్రాశస్త్యత ఉంది. ఒక్కడితో ఆగక శాస్త్రవేత్తల దృష్టిలో కూడా ఓ గుర్తింపు పొందాడీ మధ్య శని! మొన్న మధ్యన అమెరికావారు అంతరిక్షంలోకి పంపిన వాయేజర్-2 అనే అంతరిక్ష నౌక భూమి మీదకు పంపిన ఫోటోలనుబట్టి శని గ్రహానికి ఇరవై మూడు ఉపగ్రహాలు ఉన్నట్లు వెల్లడయింది అంటే—మన భూమికి ఉన్న చంద్రుడు ఒకడే-శనికి మాత్రం ఇరవై మూడు మంది చంద్రుళ్ళు ఉన్నారన్న మాట! [illegible]

-గురు

జరిగాడు గణపతి శాస్త్రికి కొడుకైన ఆరివాడు గణపతి శాస్త్రి. అరుస్తూనే వున్నాడు. ఊరికి దూరంగా వుంది ఆ అమెరికన్ ఆసుపత్రి. ఆ ఆసుపత్రికి దూరంగా వుంది లేబరేటరీ. సౌండ్ ప్రూఫ్ లేబరేటరీ... గణపతి శాస్త్రి చేసిన శబ్దాలు బయటికి పోలేదు

* * *

"మిస్టర్ శాస్త్రీ...డోన్ట్ వేస్ట్ యువర్ షార్ట్ టైమ్...మీ అరుపులు ఎవ్వరికీ వినబడవు. మీరు పందొమ్మిదేళ్ళ క్రితం నా ప్రయోగంలో చాలా సాయం చేశారు. అందుకే మీకు ప్రత్యుపకారం చేయదలుచుకున్నాను. మీ మెదడు—ఐ థింక్ ది ఫస్ట్ ఇన్ ది లిస్ట్... ఫస్టు మిస్టర్ రెడ్డి... సెకండ్ యువర్ బెటర్ హాఫ్... దానికంలో వేసి ప్రయోగించుకునే ముందు మీకు జరిగింది చెప్పదలుచుకున్నాను. అనుమానం తీరి, హాయిగా మీరు మెడికల్ సైన్సుకు సేవ చేస్తూ చనిపోవచ్చు

"మ్యాట్ అనే పేరు వాడుకలోకి రాబో తోంది. ఇప్పుడు కొన్ని ఎలక్ట్రానిక్ "చిప్స్"తో "రోబో" లేదా రోబాట్స్ తయారు చేస్తున్నారు. దీనికి "రేషనాలిటీ" వివేచనా శక్తి లేదు. అందుకే "మ్యాట్" అంటే ఈ రేషనాలిటీ వున్న మనిషిలాంటి మనిషిని నేను తయారు చేయదలుచుకున్నాను. దీనికి మెదడు పరిణామ క్రమం తెలియాలి. నీకు తెలిసే వుంటుంది. మనిషి చనిపోయినా మెదడు కొన్ని గంటల వరకు బతికే వుంటుంది. మెదడులో "సెల్స్" మనిషి చనిపోయిన వెంటనే చనిపోవు

నా పరిశోధనకు నాలుగు రకాల మనుషుల మెదడు కావాలి. ఇదెలా సాధ్యం? మీ దేశంలో శవాల్ని ఎవరూ మెడికల్ సైన్సుకు ఇవ్వడానికి ఇష్టపడరు. మరి ర్యాట్ - ఆర్. యూ. టి. యు-రి మోడ్ ఆన్డ్యులేటింగ్ బ్రెయిన్ ఎక్స్పెరిమెంటు ఎలా తయారవుతుంది. దూరంగా వున్న నా (రిమోట్) మెదడు తరంగాల (అండ్యులేటింగ్ బ్రెయిన్) వున్న మనిషి ఎలా తయారవుతాడు? అప్పుడు నాకు పద్దొమ్మిదేళ్ళ క్రితం చేసిన ఇన్ఫెర్టిలిటీ ఆపరేషను గుర్తు కొచ్చింది. అప్పుడే క్లోనింగ్ చేసి ఒక జంతువు "జీన్"ని అండంలో ఇంప్లాంటు చేశాను. అప్పుడు నాకు ఈ "క్లోనింగ్" మీద అంత నమ్మకం లేదు

ఈ "ర్యాట్" పరిశోధన మొదలు పెట్టిన తర్వాత ఇన్వెస్టిగేట్ చేసినతర్వాత స్వయం ప్రకాష్, దొరికాడు. సైన్సు విద్యార్థి కాబట్టి తొందరగానే స్నేహం అయింది. అతని స్కాల్ప్‌లో (తలపై భాగం) ఒక "మైక్రో చిప్" చిన్న ఆపరేషను ద్వారా పెట్టాను. నా ఆజ్ఞలు తరంగాల ద్వారా పంపి స్వయంప్రకాష్‌ని స్వాధీన పరచుకున్నాను. స్వయంప్రకాష్ నా ఆజ్ఞలు తు.చ. తప్పకుండా చేసేవాడు. ఎందుకో తెలుసా...నేను ఇంప్లాంటు చేసిన "జీన్" ఒక తోడేలుది కాబట్టి తోడేలుకు కూడా విశ్వాసం ఎక్కువ కుక్కలాగే... ఒకటి రెండు మైళ్ళ దూరం వరకే దాని ప్రభావం. అందుకే మోటరు సైకిలుపై మీ ఇంటి ప్రక్కనుంచి రాత్రిపూట నేను వెళ్ళిపోయేవాడిని

నేను సైంటిస్టుని. ఎక్స్పెరిమెంటు చేస్తున్నాను. అందుకే నేను పట్టుపట కుండా స్వయంప్రకాష్ సహాయంతో అన్ని వయసుల మెదళ్లు సంపాదించాను. రెడ్డిని, వెంకటలక్ష్మిని స్వయంప్రకాష్ స్వయంగా

తీసుకున్నప్పుడు స్వతంత్ర ప్రకాష్‌కి ఎలక్ట్రానిక్ తరంగాల ద్వారా ఆజ్ఞలిస్తున్నాను. కానీ 'ర్యాట్' అలా కాదు. ఎంత దూరంలో వున్నా నా మెదడులో ఆలోచన తరంగాలను గ్రహిస్తుంది. కాళ్ళు చేతులతో మనిషి లాగే వుండే ఈ "ర్యాట్" ఆకారి రూపు దిద్దుకొంది. ఆ ర్యాట్ సాయంతో నేనెన్నో "ర్యాట్"లను తయారుచేస్తా. ప్రపంచమంతా నా మనుషులే ఉన్నారు! కానీ మెదడు మాత్రం నాది!"

గణపతిశాస్త్రి వింటున్నాడు. తనకు ఆకారిణి శిశువుని గుర్తించాడు. పందొమ్మిది సంవత్సరాల క్రితం తను చేసిన తప్పు పిశాచంలా కనిపించాడు జాన్సన్...

* * *

జేబులోంచి తీసిన రివాల్వర్‌లో గణపతి శాస్త్రి బుల్లెట్లు కుప్పకూలిపడ్డాయి. ఇంకా "రివాల్వర్" అతడి మెదడు జాన్సన్ చేతిలో వుంది. సరిగ్గా అదే క్షణంలో జరగనిది జరిగింది.

విపరీతమైన గుండెనొప్పితో కూలబడిపోయాడు జాన్సన్.

"ర్యాట్" ప్రయోగశాలనుండి బయటికి వచ్చింది స్వతంత్ర ప్రకాష్ ఆకారంలో వుంది.

* * *

రెండు మూడు రోజుల తర్వాత పత్రికలో ఒక వార్త వచ్చింది:

"బయట పడుకున్నవారికి ప్రమాదం"

గత కొన్ని మూడు రోజులుగా ఒక వింత జంతువు ఊళ్ళో తిరుగుతోంది. పశువులను, మేకలను అది తింటోంది. ఈ మహాపట్నంలో మున్ముందు మనుష్యులకు ఆపద వుండకపోవచ్చు... పశువుల మీద, మేకల మీదా తోడేలు పంజా గుర్తులు ఎలా? ఏమైనా పౌరులెవరూ బయట పడుకోవద్దని హెచ్చరిస్తున్నారు!

* * *

స్వతంత్ర ప్రకాష్ మామూలుగా కాలేజీకి వెడుతున్నాడు. ఈ దశలో నిక్షిప్తమైన జాన్సన్ మెదడు తరంగాలు అప్పుడప్పుడు స్వతంత్ర ప్రకాష్ తలలో వినబడుతూ వుంటాయి.

మళ్ళీ మళ్ళీ వస్తాయి "ర్యాట్" జంతువుల బదులు మనుష్యులను తినాలని "ర్యాట్"కి అనిపిస్తే......

(జెనెటిక్ ఇంజనీరింగ్ గురించి కొన్ని భయాలు, సందేహాలు వున్నాయి. ప్రజల్లో డయాబిటీస్, మెంటల్ రిటార్డేషన్ వంటి మొదలయిన వ్యాధులు ఇంకో తరానికి పోకుండా [జెనెటిక్ ఇంజనీరింగ్ సాయంతో] ఆపవచ్చు. మరి, జాన్సన్ లాంటి స్వార్థపరులుంటే దాన్ని దురుపయోగం ... ...

— రచయిత) ❋

ఆంధ్రభూమి
సచిత్ర వారపత్రిక చదవడం
మీ ఉత్తమాభిరుచికి నిదర్శనం!